## ముఖ్యమంత్రి కార్యాలయము

## తెలంగాణ ప్రభుత్వం

**పత్రికా ప్రకటన** **తేది: 20-02-2016**

మేడారం సమ్మక్క-సారలమ్మ జాతర విజయవంతంగా ముగియడం పట్ల ముఖ్యమంత్రి శ్రీ కే. చంద్రశేఖర్ రావు ఆనందం వ్యక్తం చేశారు. లక్షలాది మంది భక్తులు హాజరైన జాతర కోసం రేయింబవళ్ళు పనిచేసిన అన్ని శాఖల అధికారులు, ఉద్యోగులు, సిబ్బందికి ముఖ్యమంత్రి కృతజ్ఞతలు తెలిపారు. అన్ని శాఖలను సమన్వయ పరచి జాతరను అద్భుతంగా జరిపేందుకు కృషి చేసిన కలెక్టర్, ఎస్పీ, ఇతర శాఖల అధికారులు, వరంగల్ జిల్లా ప్రజా ప్రతినిధులకు సిఎం అభినందనలు తెలిపారు. తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో ముందుకు పోయే విధంగా సమ్మక్క, సారలమ్మలు దీవిస్తారని సిఎం ఆశాభావం వ్యక్తం చేశారు.

**సిపిఆర్ఓ టు సిఎం**